క్లుప్తంగా

రెడ్డి బాబులేని లోటు తీరనిది



ఉంద్రపూడి(పామర్రు): గ్రామంలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి మురాలి దామోదరరావు(రెడ్డి బాబు) చేసిన కృషి అభినందనీయమని, ఆయన లేని లోటు తీరనిది అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరుడు కైలే జగదీష్ అన్నారు. మండలంలోని ఉంద్రపూడిలో రెడ్డిబాబు దశదిన కర్మ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి బాబు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉంద్రపూడి సర్పంచ్ తోట పోలాక్షి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, డి.బాలవెంకటేశ్వరరెడ్డి, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, టీ శ్రీనివాసరావు, ముప్పిడి సురేష్‌రెడ్డి, మద్దుల సుబ్రమణ్యం, తోట రాంబాబు, పెయ్యల రాజు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



పామర్రు: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉంద్రపూడి గ్రామానికి చెందిన మురాలి దామోదరరావు జ్ఞాపకార్థం పామర్రు ఉప సర్పంచ్ దేవి రెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, ఎస్సీ నాయకులు మద్దుల సుబ్రమణ్యం సౌజన్యంతో బుధవారం మజ్జిగ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, రవి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



తోట్లవల్లూరు: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 18వ తేదీన తెలుగుతో ప్రారంభమైన పరీక్షలు బుధవారం సోషల్ పరీక్షతో పూర్తయ్యాయి. వల్లూరుపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులు తోట్లవల్లూరు కేంద్రంలోను, దేవరపల్లి విద్యార్థులు పెనమకూరు పరీక్ష కేంద్రంలోను పరీక్షలకు హాజరయ్యారు. తోట్లవల్లూరులో 161 మంది విద్యార్థులకు గానూ 155 మంది, పెనమకూరులో 114 మంది విద్యార్థులకు గానూ 99 మంది సోషల్ పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ–2 సురేష్ తెలిపారు.

ఉల్లాసంగా పాఠశాల వార్షికోత్సవం



ముదినేపల్లి రూరల్: మండలంలోని పెయ్యేరు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఉల్లాసంగా జరిగింది. విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల వాతావరణం సందడిగా మారింది. ప్రధానోపాధ్యాయుడు బేతాల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కళా ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుడు సీహెచ్ చక్రధర్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

పామర్రు: మండలంలోని ఉరుటూరు గ్రామానికి చెందిన వ్యక్తి కనిపించడంలేదని పామర్రు పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని ఉరుటూరు గ్రామానికి చెందిన మంద యలమందల ఈనెల 25వ తేదీన పామర్రు గ్రామంలోని గఫార్ సెంటర్ కు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. ఈ నేపథ్యంలో యలమందల తప్పిపోయినట్లు అతడి తండ్రి ఫిర్యాదు చేశారు.

హోరెత్తిన కొడాలి నాని ప్రచారం

అభిమానులు, కార్యకర్తల్లో జోష్

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారం బుధవారం ప్రారంభించారు. పెద్ద ఎత్తున నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ అన్ని విభాగాల సీనియర్ నాయకులతో కలిసి స్థానిక 1, 36వ వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. తొలుత శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగవరప్పాడులోని చర్చిలలో ప్రార్థనలు చేసి పాస్టర్ల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ముస్లిం సోదరి మున్నీబేగం కొడాలి నానీ చేతికి విజయ సంకేతంగా జామిన్ ధరింపజేశారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరాగా నాగవరప్పాడు, వైఎస్సార్ కాలనీలలో ఇంటింట ప్రచారం చేశారు. ఓటర్లకు అభివాదం చేస్తూ ఆయన ప్రచారం కొనసాగింది. ఓటర్లు ఆయనను ఎంతో ఆప్యాయతతో పలకరిస్తూ మద్దతు ప్రకటించారు. మహిళలు హారతులు పట్టి దీవెనలు ఇచ్చారు. మహిళా కార్యకర్తలు జెండాలు ఊపుతూ ఉత్సాహంగా నానీకి స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ప్రచారం ప్రారంభించకపోవడంతో నిరుత్సాహంగా ఉన్న కార్యకర్తల్లో ప్రారంభ ప్రచారం హోరెత్తడంతో అభిమానులు, కార్యకర్తలలో జోష్ నింపింది. విజయం తనదేనంటూ అన్ని సామాజిక వర్గాలు, మహిళలు, యువత, యువకులు, వృద్ధులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకం పెంచుకున్నారని ఆ నమ్మకమే వైఎస్సార్ సీపీ పార్టీకి విజయాన్ని చేకూరుస్తుందని నానీ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఈ వలస పక్షులుగెలిచే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికే జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ, అభిమానం చూసి టీడీపీ నేతల్లో దడపుడుతోందన్నారు. రేపటి నుంచి తనకు వచ్చే ఆదరణ టీడీపీ అభ్యర్థుల్లో వణుకు పుట్టించడం ఖాయమని కొడాలి నానీ పేర్కొన్నారు.



ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యే కొడాలి నాని



కొడాలి నానీని ఆశీర్వదిస్తున్న పాస్టర్లు

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే..



కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కైకలూరు నియోజకవర్గ నాలుగు మండలాలకు వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులను బుధవారం పంపారు. ఆయా మండలాల అధ్యక్షుల వివరాలు ఇలా ఉన్నాయి.

మహిళా వింగ్ అధ్యక్షురాలు దానం మేరీ నవరత్నకుమారి (కైకలూరు), మసిముక్కు మారుతీప్రసన్న (కలిదిండి), మోరు వెంకటరమణ (మండవల్లి), చొప్పర్ల సునీత(ముదినేపల్లి), రైతు విభాగ అధ్యక్షుడు మీగడ సత్యనారాయణ (కై కలూరు), కొల్లాటి సత్యనారాయణ (కలిదిండి), గుడివాడ వెంకట మురళీకృష్ణ (మండవల్లి), వాడరేవు రామారావు (ముదినేపల్లి), బీసీ సెల్ అధ్యక్షులు చిల్లుముంత శ్యామలరావు (కై కలూరు), మామిడిశెట్టి నాగముని (కలిదిండి), తలారి నాంచారయ్య (మండవల్లి), సోమ సత్యనారాయణ (ముదినేపల్లి), ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదా మురళీకృష్ణ (కైకలూరు), దాసి ఏసుబాబు (కలిదిండి), నేతల నాగరాజు (మండవల్లి), ముత్యాల రాంబాబు (ముదినేపల్లి), ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి శిఖ (కైకలూరు), దేవరకొండ వెంకట శ్రీనివాసరావు (కలిదిండి), నల్లగొండ సతీష్ (మండవల్లి), మంచాల గంగయ్య (ముదినేపల్లి), మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.గాలిబ్‌బాబు (కై కలూరు), మహమ్మద్ సర్వర్ (కలిదిండి), మహమ్మద్ జమీల్(మండవల్లి), మహమ్మద్ సిద్దిఖ్ (ముదినేపల్లి), స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు ముక్కాల పెద్దిరాజు (కైకలూరు), చెన్నంశెట్టి సన్నీ (కలిదిండి), గరికిపాటి సాయి వెంకటేష్ (మండవల్లి), మెరుగుమాల వెంకట రమేష్ (ముదినేపల్లి), వీవర్స్ వింగ్ అధ్యక్షుడు జొన్నాదుల రామస్వామి (కైకలూరు), రామనాథం శ్రీనివాసరావు(కలిదిండి), యూ.మద్దిరామయ్య (మండవల్లి), తుమ్మచర్ల సుధాకర్ (ముదినేపల్లి), పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు దండే రవిప్రకాష్ (కైకలూరు), జి.ఆనందకుమార్(కలిదిండి), బేతపూడి ఏసేబురాజు (మండవల్లి), శీలం రామకృష్ణ (ముదినేపల్లి), వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు కొల్లాటి శ్రీనివాసరావు (కైకలూరు), తోకల జగన్మోహనరావు (కలిదిండి), గునిశెట్టి ప్రసాద్ (మండవల్లి), తోట గంగాధరరావు(ముదినేపల్లి), వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు సయ్యద్ అస్మతుల్లా బాషా(కై కలూరు), నంబూరి పృథ్వీరాజ్ (కలిదిండి), పెరుమాళ్ల కొండారెడ్డి (మండవల్లి), వాసే జయరాజు (ముదినేపల్లి), పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు సింగంశెట్టి రాము(కైకలూరు), పండు రవికుమార్ (కలిదిండి), జొన్నలగడ్డ నాగరాజు (మండవల్లి), కొల్లి గోపాలకృష్ణ (ముదినేపల్లి), వాణిజ్య విభాగ అధ్యక్షుడు గాథంశెట్టి వెంకటేశ్వరరావు (కైకలూరు), వేమూరి వెంకట సత్యనారాయణ (కలిదిండి), గురుగుబెల్లి నరసింహారావు (మండవల్లి), పెరుమాళ్ల రత్నకామేశ్వరరావు(ముదినేపల్లి), క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మండే జేమ్స్ (కైకలూరు), బల్లవరపు ఇస్రాయేల్ (కలిదిండి), కోటి సైమాన్ (మండవల్లి), వెంటప్రగడ ఎపప్రోదితు (ముదినేపల్లి), యూత్ వింగ్ అధ్యక్షుడిగా అబ్దుల్ మాలిక్ (కైకలూరు)ను నియమించారు.

మట్టి తవ్వకాలను అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

ముమ్మ: ముమ్మ గ్రామ శివారు కొడాలి రోడ్డులోని విజయలక్ష్మి ఆక్వా ప్రొడక్ట్స్‌లో అనుమతులు లేకుండా మెరక తొలగింపు సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పనులను నిలిపి వేశారు. ఏవిధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా ఫ్యాక్టరీ పరిధిలో మేరకలను పొక్లెయిన్ సాయంతో తొలగించి ట్రాక్టర్లతో సమీపంలోని పొలాల్లోకి తరలింపు పనులను ప్రారంభించారు. అనుమతులు లేకపోవడంతో తహసీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మీ ఆదేశాల మేరకు ఆర్ఐ ఈడే విజయలక్ష్మి, వీఆర్వో జి.రాజేంద్రప్రసాద్ పనులను ఆపివేయించారు. మైనింగ్ అధికారుల వద్ద, ఉయ్యూరు ఆర్డీఓ వద్ద అనుమతులు తీసుకున్న పనులు ప్రారంభించుకోవాలని రెవెన్యూ అధికారులు సూచించారు.

ప్రొటీన్ పౌడర్ పంపిణీ



కై కలూరు: రంజాన్ మాసంలో కాల్వగట్టు ముస్లిం మహిళలకు లాస్య హాస్పిటల్ డాక్టర్ ప్రశాంతి రూ.9,260 విలువ కలిగిన ప్రొటీన్ పౌడర్ డబ్బాలను బుధవారం పంపిణీ చేశారు. డాక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటున్న మహిళలకు అదనపు శక్తిని ఇవ్వడానికి పాలలో కలుపుకుని తాగే ప్రొటీన్ పౌడర్‌ను అందించామన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు

పామర్రు: పామర్రు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన అనేక మంది ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో తోట్లవల్లూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తిరుమలశెట్టి వాసు ఆధ్వర్యంలో తోట్లవల్లూరు, పమిడిముక్కల మండలాలకు చెందిన 70 మంది ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారంజక పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలనే తలంపుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా ఉన్న సింహాద్రి చంద్రశేఖర్ రావును కూడా ప్రజలందరూ తమ మద్దతు తెలిపి రానున్న కాలంలో గెలిపించుకోవాలన్నారు. నాయకుడు తిరుమలశెట్టి వాసు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం కావాలని, మళ్లీ ఎమ్మెల్యేగా అనిల్‌కుమార్ గెలిపించేందుకు తన వంతు సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తోట్లవల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ సాంబశివారెడ్డి, నాయకులు శేషురెడ్డి, సురేంద్రరెడ్డి, కిలారం శ్రీనివాసరావు, బీఎస్ కోటేశ్వరరావు, రూబేన్, సాంబశివరావు, జగన్‌మోహన్‌రావు, గవాస్కరరాజు పాల్గొన్నారు.



నాయకులకు కండువాలను కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

సంక్షేమ పథకాలు జగనన్నకే సాధ్యం

ముదినేపల్లి రూరల్: పేదల పాలిట వరంలాంటి సంక్షేమ పథకాలను పారదర్శకంగా సమర్థవంతంగా అమలు చేయడం ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యపడుతుందని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మండలంలోని ఈడేపల్లిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్ తరపున బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, నాయకులు మోట్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, పేర్ని పృథ్వీ, రాచూరి కుమార్ పాల్గొన్నారు.



ఈడేపల్లిలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి

ముందస్తు అనుమతులు తప్పనిసరి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీదేవి

పామర్రు: రానున్న ఎన్నికల ప్రచారానికి , సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పామర్రు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుదృష్ట్యా అభ్యర్థులు, వారి అనుయాయులు ఇంటింటి ప్రచారంచేయాలన్నా, రోడ్డు షో సభలు, సమావేశాలు ఊరేగింపులు, ర్యాలీలతో పాటు అక్కడ వాడే లౌడ్ స్పీకర్లకు, స్పీకర్లతో కూడిన వాహనాలకు కరపత్రాల పంపకం జెండాలు బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్లు, ప్రదర్శనకు, ఇతర ప్రచార వాహనాలకు 48 గంటల ముందుగా సువిధ యాప్ ద్వారా లేదా నేరుగా దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

కైకలూరు: నియోజకవర్గంలో అభివృద్ధి జరిగి ఉంటేనే ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు మరో పర్యాయం ఓటు వేసి విజయం అందించాలని ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గోపవరంలో బుధవారం ఆమె ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ ఉలిసి వసంతకుమారి, నాయకులు ఉలిసి శ్యాంబాబు, ఉప్పలపాటి జయదేవ్, గెడ్డాడ కోటేశ్వరరావు, ఆకునూరి వెంకటేశ్వరరావు, బండి జ్ఞానేషు, ఫ్రాన్సిస్, కాసులు, బందా నారాయణ, కన్నా రమేష్, పంజా రామారావు, నాగు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి

బురద రాతలు.. వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేవు

కై కలూరు: పచ్చ మీడియా బురద రాతలు వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేవని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కుమారుడు వినయ్ పేర్కొన్నారు. ఓ పత్రికలో అసత్య వార్తలు రావడంపై ఏలూరు రోడ్డు కార్యాలయం వద్ద పాత్రికేయులు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కూటమి అభ్యర్థి అని ప్రచారం చేస్తున్న కామినేని శ్రీనివాస్ గ్రామాల్లో ఏం మాట్లాడుతున్నారో అవే ఆ పత్రిక, చానల్‌లో వార్తలుగా వచ్చాయన్నారు. కొల్లేరులో ఒక్క సెంటు భూమి ఆక్రమించినట్లు నిరూపణ చేస్తే తన తండ్రి రూ.కోటి చెల్లించి రాజకీయాల నుంచి తప్పుకుంటానని, ఇది వరకే సవాల్ విసిరారని గుర్తు చేశారు. కామినేనికి ఆయన స్వగ్రామం వరహాపట్నంలో లక్ష్మీనృసింహుని సన్నిధిలో తప్పు చేయలేదని ప్రమాణం చేయడానికి తమ కుటుంబం సిద్ధంగా ఉందన్నారు. కామినేని మంత్రిగా ఉన్న సమయంలో కొల్లేరులో ఆక్రమ చెరువులు తవ్వించి ఎకరానికి డబ్బులను ఆయన మనుషుల ద్వారా వసూలు చేయించారన్నారు. మా తండ్రీకొడుకులపై ఆరోపణలు చేస్తున్న కామినేని కొడుకు హైదరాబాద్‌లో మాజీ స్పీకర్ కొడుకుతో కలిసి సెటిల్‌మెంట్లు చేయడం నిజం కాదా? అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో 13 వేల మందికి ఇళ్ల పట్టాలు అందించి, కైకలూరు వైఎస్సార్ గ్రీన్ విలేజ్‌లో 100 ఎకరాల్లో ఇప్పటికే మూడు వేల పైనే పట్టాలు అందిస్తే అభివృద్ధిని పక్కన పెట్టి లేనిపోని అభాండాలు వేస్తున్నారన్నారు. కామినేని మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో కేవలం శిలాఫకాలు మాత్రమే వేశారన్నారు. వైఎస్సార్ సీపీ వచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు కేటాయించడంతో పనులు పూర్తి చేశామన్నారు. ఇందుకు ఉదాహరణ సర్కారు కాల్వపై పెద్దింట్లమ్మ వారధి అని చెప్పారు. నియోజకవర్గంలో గత్యంతరం లేక ఓడిపోయే సీటును కామినేనికి కేటాయించారన్నారు. నేషనల్ హైవే పనులకు టిప్పర్లతో మట్టి వెళుతుంటే సాండ్ మాఫియా అని విమర్శిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగే పనులకు వెళుతున్న టిప్పర్లను కామినేని నిలుపుదల చేయగలరా అన్ని ప్రశ్నించారు. పొలిటికల్ బ్రోకర్ పేరును సార్థకం చేసుకున్న కామినేని వయసుకు తగ్గ పనులు చేయాలని హితవు పలికారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత కామినేని నియోజకవర్గాన్ని వదిలివెళ్లడం ఖాయమన్నారు. కార్యక్రమంలో డీఎన్నార్ చిన్నకుమారుడు శ్యామ్, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ముంగర నరసింహారావు పాల్గొన్నారు.



సమావేశంలో అసత్యాలతో కూడిన పత్రిక కథనాన్ని చూపిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు వినయ్

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

మండవల్లి: మండవల్లిలో పోలింగ్ స్టేషన్లను రిటర్నింగ్ అధికారి భాస్కర్, తహసీల్దార్ జె.సుభాని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. తాగునీరు, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ తప్పనిసరిగా ఉండవలసిన ఆవశ్యకతను బీఎల్వోలకు సూచించారు.



పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి భాస్కర్

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

కైకలూరు: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రానివ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ వీవీ ఉమామహేశ్వరరావు కార్యదర్శులకు సూచించారు. కైకలూరు ఎంపీడీఓ కార్యాలయంలో తాగునీటి సరఫరా అంశంపై కార్యదర్శులతో బుధవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో కాలువలకు తాగునీటిని విడుదల చేసే అవకాశం ఉందన్నారు. అన్ని పంచాయతీ తాగునీటి చెరువులలో నీరు నింపడానికి అన్నీ సిద్ధం చేసుకోవాలని కోరారు.

నేడు నీటి సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: స్థానిక పెద ఎరికపాడులోని ప్రధాన నీటి సరఫరా కేంద్రం నుంచి టిడ్కో గృహాలు, హౌసింగ్ కాలనీకి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నందున గురువారం 3 నుంచి 24 వార్డుల పరిధిలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందువలన శాంతినగర్, గుడ్‌మెన్‌పేట, ఆర్టీసీ కాలనీ, బంటుమిల్లి రోడ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద గల రిజర్వాయర్ల పరిధిలో ఒక్కరోజు తాత్కాలికంగా నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

కలిదిండి: వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే డీఎన్నార్ పెద్ద కోడలు దూలం శ్రీఅనుపమ కోరారు. చినతాడినాడ పంచాయతీ పరిధిలో పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటా వివరిస్తూ, ఓటును ఫ్యాన్ గుర్తుకు చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ గండికోట ఏసుబాబు, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్య క్షుడు తిరుమాని రమేష్, ముసలయ్య, వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు అన్నప్రసాదాలయం ప్రారంభం

మండవల్లి: మండవల్లిలో కొలువై ఉన్న శ్రీ దత్తపరంపర షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం ఉదయం 9.38 గంటలకు షిర్డీ సాయి అన్నప్రసాదాలయం ప్రారంభించనున్నట్లు సాయి సేవకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 గంటలకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

నేడు 4, 5 వార్డుల్లో కొడాలి నాని ప్రచారం

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పట్టణంలోని 4, 5 వార్డులలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎన్నికల కార్యాలయ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 4వ వార్డులోని రావులకొల్లు మల్లేశ్వరరావు నివాసం వద్ద నుంచి ఈ ప్రచారం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.